

కార్పొరేషన్: కేబుల్ బ్రిడ్జి సమీపంలో హరితోత్సవంలో పాల్గొన్న మంత్రి గంగుల కమలాకర్, అధికారులు, ప్రజాప్రతినిధులు

# పచ్చని పండుగ

## ఊరూరా ఘనంగా హరితోత్సవం

- ఉత్సాహంగా పాల్గొన్న ప్రజలు
- మొక్కలు నాటి నీళ్లు పోసిన ప్రముఖులు
- వన సంరక్షకులకు ఘన సన్మానం
- కరీంనగర్‌లో పాల్గొన్న మంత్రి గంగుల, కలెక్టర్ కర్ణన్
- గంగాధరలో ఎమ్మెల్యే రవిశంకర్, హుజూరాబాద్‌లో మండలి విప్ కౌశిక్‌రెడ్డి హాజరు

కరీంనగర్, జూన్ 19(నమస్తే తెలంగాణ) : తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా హరితోత్సవం జిల్లా వ్యాప్తంగా ఉత్సాహంగా సాగింది. ప్రతి పల్లె, గ్రామం, పట్టణాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటి, నీళ్లు పోసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముందుగా మొక్కలు నాటే ప్రాంతాలను ముగ్గులు వేసి అందంగా అలంకరించారు. ఆయా చోట్ల ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మొక్కల ప్రాముఖ్యతను, పచ్చదనం పెంపు కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. కాగా, కరీంనగర్‌లోని తీగల వంతెన వద్ద రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ కలెక్టర్ ఆర్వీ కర్ణన్, మేయర్ వై సునీల్‌రావుతో కలిసి మొక్కలు నాటారు. అక్కడి నుంచి పద్మనగర్‌లోని పశుగణాభివృద్ధి సంస్థ వద్ద కూడా మొక్కలు నాటి, అనంతరం నిర్వహించిన సభలో పాల్గొన్నారు. ఒక్కరోజే జిల్లా వ్యాప్తంగా 6 లక్షల మొక్కలు నాటుతున్నట్లు మంత్రి వెల్లడించారు. కొత్తపల్లి పట్టణంలో జరిగిన హరితోత్సవంలో మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు పాల్గొన్నారు. గంగాధర మండల కేంద్రంలో చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. నర్సరీలో మొక్కలను పరిశీలించారు. మొక్కలు ఎండిపోకుండా కాపాడుతున్న వన సంరక్షకులను ఘనంగా సన్మానించారు. హుజూరాబాద్ పట్టణంలో మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక మొక్కలు నాటారు. మానకొండూర్ మండలం ఈదుల గట్టెపల్లిలో సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్‌లో జడ్పీ సీఈవో ప్రియాంక, ఎంపీపీ కేతిరెడ్డి వనిత మొక్కలు నాటారు. అలాగే, ప్రతి గ్రామంలో హరితోత్సవం ఉత్సాహంగా సాగింది.



గంగాధర: మండల కేంద్రంలో లో విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్



మానకొండూర్ రూరల్: హరిత వన సంరక్షకులను సన్మానిస్తున్న జీవీ రామకృష్ణారావు, గరిమాఅగర్వాల్, తదితరులు



తిమ్మాపూర్: : సంపద వనంలో మొక్క నాటి నీళ్లు పోస్తున్న జడ్పీసీఈవో, ఎంపీపీ తదితరులు



చొప్పదండి: రేవెల్లిలో మొక్క నాటుతున్న జడ్పీటీసీ సౌజన్య, మార్కెట్ కమిటీ చైర్మన్ చుక్కారెడ్డి



రాంనగర్: మొక్క నాటుతున్న సీపీ సుబ్బా రాయుడు



మానకొండూర్ రూరల్: మొక్క నాటుతున్న జీవీఆర్, అదనపు కలెక్టర్



కొత్తపల్లి: మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు



రామడుగు: వెలిచాలలో మొక్క నాటుతున్న సర్పంచ్ వీర్ల జరోజన



హుజూరాబాద్: జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులతో హరితహార మానవహారం

బల్‌సెమెన్ సెంటర్‌లో మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, మేయర్ సునీల్‌రావు





జమ్మికుంట: మొక్కలు నాటుతున్న మున్సిపల్ పాలకవర్గం, అధికారులు, తదితరులు